సూర్య
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,8 జనవరి 2024



# హైదరాబాదు వెళ్లి పెన్షన్ అందించిన వాలంటీర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో,13వ సచివాలయం (వీవర్స్ కాలనీ) 27వవార్డ్‌కు చెందిన వృద్ధాప్య పెన్షన్ దారుడైన జక్కంశెట్టి నాగయ్యక్యాన్సర్ బారినపడి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో ఉన్న బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్"లో క్యాన్సర్ చికిత్స పొందుతున్నాడు.

27వ వార్డు కౌన్సిలర్ కవురు సందీప్ సుమారు 397కి.మీప్రయాణం చేసి అతనికి వృద్ధాప్య పెన్షన్ రూ.3,000 అందించాడు. ఈసందర్భంగారాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు ,పురపాలక సంఘ చైర్పర్సన్ బర్రి శ్రీ వేంకటరమణ, కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ కామన నాగిని, మరోవైస్ చైర్మన్ కొత్తపల్లి నాని తదితరులు సందీప్‌ను అభినందించారు.

# పంచాయితీరాజ్ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్ నిధులతో చేపట్టిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆదివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ,డిప్యూటీ ఇంజనీర్లతో జిల్లా ప్రజా పరిషత్ నిధులతో చేపట్టిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించడమైనది.

ఈసమావేశంలోజిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను ,15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టవలసిన 604 రకాలపనులలో ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించిపంచాయితీరాజ్ మూడంచెల వ్యవస్థలలో కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయవలసినదిగాను,ఇప్పటిదాకా జిల్లాపరిషత్ నిధులనుండి మంజూరు చేయబడినటువంటి పనులను వెంటనే పూర్తి చేయవలసినదిగాను అలానే మంజూరు కాబడి మొదలుపెట్టనిపనులను సత్వరమే ప్రారంభించి ఎన్నికలు నియమావళికి ముందుగానే పూర్తిచేయాలని అందరూ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అటులనే మంజూరు కాబడి మొదలు పెట్టుటకు అవరోధ మున్న పనులనురద్దుచేయుటకు ప్రతిపాదనలు జిల్లా పరిషత్ పంపవలసిందిగా



సూచించి ఉన్నారు.ఈకార్యక్రమంలో కెవస్ఎస్ సుబ్బారావు, గ్రామీణ నీటిసరఫరా విభాగము పర్యవేక్ష ఇంజనీర్ ఎం.వి.వి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరురామస్వామి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము నుండిఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రమాకాంత రావు,శ్రీనివాస్, రమణమూర్తిలు డిప్యూటీ ఇంజనీర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దత్తత పిల్లలను జాగ్రత్తగా పెంచుకోవాలి

**కర్ణాటక రాష్టానికి చెందిన దంపతులకు గృహ శిశు బాలిక దత్తత**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కర్ణాటక రాష్ట్రానికి చెంది పిల్లలు లేని దంపతులకు ఏలూరులోని శిశు గృహలో పెరుగుతున్న బాలికను మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమక్షంలో దత్తతకు ఇచ్చారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో16 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికను కర్ణాటకకు చెందిన హరీష్ కె.పుష్పాల దంపంతులకుదత్తత అందజేశారు. ఈ సందర్భంగా దత్తత ధ్రువపత్రాలను వారికి కలెక్టర్ అందజేశారు. 16 సంవత్సరాల వయస్సు గల బేబీ సిరి అనే బాలికనుకర్ణాటకకు చెందిన దత్తత అర్జీదారీలు హరీష్.కెపుష్ప దంపతులు 2020సం.లో బాలిక కొరకు అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది.



హరీష్‌పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్నారు. పుష్ప గృహిణిగా వున్నారు. పెద్ద పిల్లలను దత్తత పొందువారు తగు జాగ్రత్తలు పాటించి పిల్లలను జాగ్రత్తగా పెంచాలని కలెక్టర్ సూచించారు. వారిపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమన్నారు.చైల్డ్ కేర్ ఇన్నిట్యూట్‌లో ఆశ్రయము పొందుతున్న అనాథ పిల్లలు దత్తత వెళ్ళుటకు ఇష్టపడిన వారిని కారా నియమ నిబంధనల ప్రకారము చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ఆర్డర్స్ ద్వారా దత్తత ఇచ్చుటకు తగు చెర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారాతధికారి, కె. పద్మావతి, జిల్లా బాలల సంరక్షణా అధికారి సిహెచ్.సూర్యచక్రవేణి,బాలల రక్షణాధికారి ఆర్. రాజేష్, శిశు గృహ మేనేజర్ భార్గవి పాల్గున్నారు.

# చంద్రబాబు సభకు తరలివెళ్ళిన దేశం శ్రేణులు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు నరసాపురం నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తునతరలి వెళ్లారు .ఆదివారంఆచంటనియోజకవర్గంలో రాకదలిరా సభకు చంద్రబాబు విచ్చేశారు. నర్సాపురంనియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, ఆపార్టీ యువనాయకుడు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయు డులనాయకత్వంలో భారీమోటార్‌సైకిల్‌ర్యాలీజరిగింది. నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు పార్కు ఆధునికరణ పనులు ప్రారంభం

**ఏలూరు,మేజర్‌న్యూస్:**స్థానిక వసంతమహల్ సెంటర్ వద్ద పొట్టి శ్రీరాములు పార్కు ఆధునికరణ సుందరీకరణ పనులను మాజీ డిప్యుటి సిఎం ఆళ్ళనాని ఆదివారం ప్రారంభించారు.ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగంచేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.



## చిన్నారికి అండగా నిలిచిన ఆళ్లనాని

**-అనారోగ్యానికి గురైన బాలునికి దివ్యాంగుల పెన్షన్**
**-గతంలో బాలుని వైద్య చికిత్స నిమిత్తం రూ.5లక్షల ఎల్ఓసి అందజేత**

**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరు 31వ డివిజన్‌కు చెందిన బండ్ల మూడి కోటేశ్వరరావు, లక్ష్మీతులసి కుమారు డు బండ్లమూడి దుర్గా జయన్స్ అనారోగ్యానికి గురి కాగా ఆ బాలుని వైద్య చికిత్స నిమిత్తం మాజీ డిప్యుటి సిఎం ఆళ్లనాని గతంలో సుమారు 5 లక్షల మేర సహాయం అందించారు. అనంతరం బాబుకు క్రమంగా కంటి చూపు మందగించడంతో ఈ నెలలో దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేశారు. ఈ మేరకు ఆళ్ల నాని చేతుల మీదుగా కొత్తగా మంజూరైన పెన్షన్ అందచేశారు. తమకు అన్ని విధాలా అండగా నిలిచిన ఆళ్ల నానికి బాలుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతర్లంక లక్ష్మణ రావు, తదితరులు పాల్గొన్నారు.



## యువత చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలి



**పోలవరం,మేజర్‌న్యూస్:** యువత చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఎల్ఎన్‌డిపేటగ్రామానికిచెందినయువతకు శ్రీనివాసరావు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో తమ సత్తా చూపించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని , చదువులలో కూడా మంచి ఉత్తీర్ణత సాధించాలని యువకులకు పలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయంలో ఇరువర్గాల ఘర్షణ

**ఫ్లెక్సీల వివాదంలో కత్తులతో పరస్పరం దాడులు**
**10 మందికి గాయాలు**

**నూజివీడు,మేజర్‌న్యూస్:**నూజివీడుఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు కార్యాలయంలో ఆయన కుమారుడు వేణుగోపాల అప్పారావు సమక్షంలో నూజివీడు పట్టణంలోని ఇది వర్గాలు దాడికి పాల్పడ్డాయి. ఈదాడిలో ఆరుగురికి గాయాలయ్యాయి. దాడిని నివారించేందుకు వెళ్లిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కోటగిరి సందీప్ కూడా తీవ్ర గాయాలుఅయ్యాయి.స్థానిక పెద్దగాంధీ బొమ్మ సెంటరు టర్నింగ్లో తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన వాణిజ్య భూమి ఉంది. ఈ వాణిజ్య భూమి ప్రధాన రహదారి మీదుగా ఉండటంతో మేకల అనిల్ (ఈయన భార్య మాజీ కౌన్సిలర్) ఫోటోతో ఎమ్మెల్యే ప్రతాపారావు చెందిన బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ వాణిజ్య భూమికి పక్కనే రంగబాబు (ఈయన భార్య ప్రస్తుత కౌన్సిలర్)కు ఫ్లెక్సీల ప్రింటింగ్ ప్రెస్ ఉంది. ఈయన కూడా ఫ్లెక్సీలు పెట్టుకోవాలని ప్రయత్నం చేస్తూ మేకల అనిల్‌కి పలు పర్యాయాలు చెప్పాడు.ఈ విషయం పై గత 15 రోజుల నుంచి గొడవ జరుగుతుంది. ఇరు వర్గాల మధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరించేం దుకు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు కుమారుడు వేణుగోపాల అప్పారావు ఇరువర్గాలతో ఆదివారం సాయంత్రం మాట్లాడుతున్నారు.

ఈ తరుణంలో రంగబాబు వర్గానికి చెందిన నలుగురు వ్యక్తులు అనిల్ కుమార్‌పై చేయి చేసుకున్నారు.దీంతో ఇరువర్గాలు ఘర్షణ పడ్డాయి. ఫ్లెక్సీలు చించే కత్తులతో దాడులు చేసుకున్నారు. ఘర్షణ నివారించేందుకు వెళ్లిన వైఎస్ఆర్సిపి నాయకులు కోటగిరి సందీప్‌కు కూడా గాయాలు అయ్యాయి. ఇరువర్గాల దాడుల్లో పదిమందికి గాయాలయ్యాయి.అందులో నలుగురిని ఆసుపత్రికి తరలించారు.

# ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన దాడులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య డిమాండ్**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అ ప్పారావు కార్యాలయంలో ఆదివారం నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెందిన ఇరువర్గాల మధ్య జరిగినదాడులు, కత్తులతో దాడులు చేసుకోవడం వంటి సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేయాలని నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నంరామకోటయ్యడిమాండ్ చేశారు.ఆదివారం సా యంత్రంఆయనవిలేకరులతోమాట్లాడుతూఇటు వంటి విషసంస్కృతినిపోలీసులుఉక్కుపాదంతోఅణిచి వేయాల నికోరారు.ఈఘటనపైపోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, అనంతరం నిందితులపైచర్యలు తీసుకోవాలని కోరారు. కత్తులుతో దాడులు చేసుకునే సంస్కృతి నూజివీడులో గతంలో ఎన్నడూలేదని,దీనినిఆదిలోనేతుంచి వేయాలని సూచిం



చారు.తిరుమలతిరుపతి దేవస్థానానికి చెందిన వాణిజ్య స్థలాన్నివ్యక్తిగతప్రచారాలకువాడుకోవడంపై పురపా లక సంఘంఅధికారులుచర్యలు తీసుకోవా లని, అద విధంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన అధికారులు కూడా తగు చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులుచిన్నంరామకోటయ్య డిమాండ్ చేశారు.

# వేసవి నాటికి నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉండదు

**ప్రభుత్వ విప్ ముదునూరి**



**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** వచ్చే వేసవిలోపు ఎక్కడ మంచినీటికి ఇబ్బంది లేకుండా శాశ్వతముగా పనులు పూర్తి చేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.మండలంలోని ముత్యాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద :రూ 42.80, లక్షలు జల జీవన్ మిషన్ నిధులు తో చేపట్టిన త్రాగునీటి వసతులు అభివృద్ధి పనులకు ఆదివారం ముదునూరి ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ పైపులైన్లు నిర్మించి 30 సంవత్సరం పైబడినందున శిధిలావస్థలకు చేరి శివారు ప్రాంతానికి త్రాగునీటి ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు.పాత పైప్ లైన్లు స్థానంలో కొత్త పైప్ లైన్ నిర్మాణమునకు శ్రీకారం చుట్టేమన్నారు. అనువైన ఓవర్ హెడ్ ట్యాంకు దానికి కావలసిన కొత్త పైపు లైనుకి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని ముత్యాలపల్లి గ్రామంలో 60 వేల లీటర్ల మంచినీటి ట్యాంకును ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని ప్రభుత్వంయొక్క ఆలోచనని ఆయన అన్నారు. గ్రామంలో గదల్ల వంపు, చింత రేవు, ముత్యాలపల్లి ,ఎస్సీ కాలనీ,రూ:43లక్షలతో పైప్‌లైన్ నిర్మాణంతోపాటు 600 కుటుంబాలకు కొత్తగా కుళాయి కనెక్షన్ ను ప్రభుత్వ ఇవ్వ ను%శీ%దని ఆయన అన్నారు. ఈ పనులు ప్రతి గ్రామంలోనూ రూ:65 కోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం 45 గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా పనులు మొదలు పెట్టగా. కొన్ని పనులు పూర్తి అవ్వగా కొన్ని పనులు జరుగుచున్నవని కొన్నిటికి టెండర్లు పిలిచి ఉన్నామని ఆయన అన్నారు.వచ్చే వేసవి నీ దృష్టిలో పెట్టుకుని ఏప్రిల్ నెలలోపు ఈ పనులన్నీ పూర్తి చేసి ఎక్కడ మంచి నీటికి ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళికతో శాశ్వతమైన పనులను చేసి ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీరు ను అందిస్తామని ఆయన అన్నారు. గతంలో మెయిన్ పంపింగ్ స్కీము సెండ్ వాటర్ ఫిల్టరు బెడ్ ద్వారా మంచినీళ్లు ఇచ్చేవారుమని ఇప్పుడు ప్రతి స్కీము లోను కొత్త టెక్నాలజీతో మైక్రో ఫిల్టర్ లు ఏర్పాటు చేసి తక్కువ సమయంలో ఎక్కువ ఫిల్టర్ అయ్యేలా చేయడం జరిగిందన్నారు. తద్వారా ప్రతి గ్రామానికి ఫిల్టర్ వాటర్ లిఫ్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. ముత్యాలపల్లి గ్రామంలో రూ: 70 లక్షలు రూపాయలు ఇంటర్నల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయగా రూ:30, లక్షలు తో రోడ్లు నిర్మించమన్నారు. మిగతారూ: 40 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.సిసి రోడ్లు నిర్మాణమును చేపట్టి పనులు పూర్తి చేస్తామని ప్రసాదరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమని బాపూజీ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంగ్రాజు చల్లారావు, గ్రామ సర్పంచ్ కొప్పనాతి పల్లయ్య, కర్రీ ఏసు, రేవురాంబాబు,బర్రిస్వామువోలు, పొన్నమండ సూరయ్య, కొల్లాటి సోమరాజు, కొల్లాటి రామారావు, కొల్లాటి నాగరాజు మైల నాగరాజు, కదలి నాగరాజు, బొక్క పెద్దిరాజు, బొక్క వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈటీలోకేష్ తదితరులు పాల్గొన్నారు

# 633 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**తాడేపల్లిగూడెం వైసీపీ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ క్రొత్తగా మంజూరు అయినా 633 మందికి పెన్షన్లు అందచేశారు.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెన్షన్ కావాలి అంటే చనిపోయిన వారి స్థానంలో క్రొత్తవారికి రాస్తాము అనే పరిస్థితి ఉండేది. ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న దుర్మార్గుడు చంద్రబాబు. విచ్చలవిడిగా దోచేసుకుని కనీసం పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితి.ఆనాడు జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరు మీద అబద్ధపు హామీలుఇస్తున్నాడని,దానికిరాష్ట్రబడ్జెట్‌కూడాసరిపోదని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వ్యతిరేక ప్రచారం చేయలేదా.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోలబ్ధిదారులను జల్లెడపట్టి లబ్ధిదారులను వెతికిపట్టుకుని సంక్షేమ పథకాలుఅందిస్తున్నాం.సీపీఐ, సీపీఎం లాంటి కమ్యూనిస్టు పార్టీలు సైతం ప్రస్తుతం సిద్ధాంతాలను ప్రక్కన పెట్టేసి చంద్రబాబు డబ్బుకు లొంగిపోయారు.చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీలకు పవన్ కళ్యాణ్ అయినా, వామపక్ష పార్టీలు అయినా లొంగిపోవాల్సిందే. పెన్షనర్ల దగ్గర కూడా లంచం తీసుకున్న దుర్మార్గులు తెలుగుదేశం పార్టీ నాయకులు అని ఆరోపించారు.

## ప్రజా నాయకుడు వంగవీటి మోహన్ రంగ

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** ప్రజా నాయకుడు వంగవీటి మోహన్ రంగ అని ఆయన తనయుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ అన్నారు. తిరుమల దేవిపేటగ్రామంలో వంగవీటియూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రంగ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగ అందరివాడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఎనలేని కృషి చేసారని ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు జెట్టి గురునాధ రావు, పారేపల్లి రామారావు, డికెడి సత్యనారాయణ పలువురు రంగఅభిమానులుపాల్గొన్నారు. తిరుమల దేవి పేట తోట లక్ష్మీనారాయణ ఆయన బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో సభా స్థలానికి చేరుకున్నారు.

# అంగన్వాడీలకు ఎస్మా వర్తించదు

**సిఐటియు కార్యదర్శి రాజా రామ్మోహన్ రాయ్**

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వంలో పూర్తిస్థాయి ఉద్యోగులపై మాత్రమే ఎస్మా ప్రయోగించే హక్కు ప్రభుత్వానికి ఉన్నదని, అంగన్వాడీలపై ఆ ప్రయోగం చేసే హక్కు ప్రభుత్వాలకు లేదని సిఐటియు జిల్లా కార్యదర్శికె రాజా రామ్మోహన్ రాయ్ అన్నారు. ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె 27వ రోజు చేరుకు న్నది. దీనిలో భాగంగా స్థానికఅంబేద్కర్ సెంటర్లోనిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కేరాజా రామ్మోహన్ రాయ్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి మహిళల పట్ల చాలా నిర్లక్ష్య వైఖరిదొరనీతో వ్యవహరిస్తుందన్నారు. అంగన్వాడీలుకు వర్తించని ఎస్మా జీవోని ప్రయోగించి భయపెట్టాలను కోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్మా జీవో ప్రకారం మీరు అనుకున్నట్టే వారిని పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గుర్తు చేశారు.ఈఎస్మా జిఓరాష్ట్రంలో ఉద్యోగులు కార్మికులు హక్కులకోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న కార్మిక వర్గాన్ని ఉద్యోగ కార్మికులకు ఉంటున్నకార్మికవర్గాన్ని అణచి వేయాలని ఉద్దేశంతోటే ఎస్మా జీవోను ప్రభుత్వం ముందు తీసుకొచ్చిందని విమర్శిం చారు. ప్రజల పక్షాన కార్మికుల పక్షాన ఉద్యోగుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న కార్మిక వర్గాన్ని అణిచివేయాలనుకోవడం ప్రభుత్వ అవేక చర్యలకు నిదర్శనం అన్నారు.



రానున్న కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ కార్మిక ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తక్షణం న్యాయమైన అంగన్వాడి కోర్కెలను పరిష్కరించే వరకు ఒక్క అంగన్వాడీకార్యకర్త కూడా సమ్మె విరమించేదిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలోసిఐటిజిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు, పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఉధృతం



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఉతృతం చేస్తామని ఐద్వా జిల్లా కార్యదర్శి శ్యామలరాణి అన్నారు. ముదినేపల్లిలో అంగన్వాడీల సమ్మె 27వ రోజుకు చేరుకున్నాయి. సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీలు ఎస్మా జీవో ప్రతులను తగలబెట్టారు. ఈ సమ్మె శిబిరం వద్ద ఆమె మాట్లాడుతూ సమ్మె కొనసాగింపు విజయ లక్ష్యాన్ని చేదిస్తుందన్నారు. అంగన్వాడి కార్యకర్తలు ఎవరు స్థైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ సమ్మె ప్రభావానికి ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. యుటిఎఫ్ నాయకులు జి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి డిమాండ్లు తక్షణం ఆమోదించాలన్నారు. ఈ సమ్మెకు జడ్పిటిసి మాజీ సభ్యులు విజయలక్ష్మి బికేఎం నాని సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో అంగనవాడి నాయకులు సొంగ మణి,సూరపునేని అరుణ,పద్మ ,రిబ్కా,తులసి,రమణి తదితర అంగన్వాడీలు పాల్గొన్నారు.

## యూరియా కలిపిన నీరు తాగి ఐదు పశువులు మృతి తెలంగాణ వీణ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని గుండుగొలుకుంట గ్రామంలో యూరియా కలిపిన నీరు తాగి ఐదు పాడే పశువులు చనిపోయిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు యువనేత బొండాడ వెంకన్న ఘటన స్థలానికి చేరుకుని రైతు ఉజ్జు గంగరాజు పరామర్శించి గ్రామస్తులను ఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటారని భరోసా కల్పించారు. రైతును పరామర్శించిన వారిలో జడ్పిటిసి చిగురుపల్లి సామ్యూల్, స్థానిక సర్పంచ్ బండారు ధనలక్ష్మి, సొసైటీ చైర్ పర్సన్ గోపా నాగేశ్వరరావు, బండారు కాశీ చిలుకూరు సుబ్రహ్మణ్యం, సాధనాల రాజు, బండారు వెంకన్న బాబు, కుమ్మరి రమేష్, యలమర్తి భాస్కర సోదరి, మానుకొండ సుబ్బారావు, మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# విశ్వబ్రాహ్మణుల ఉత్తరక్రియలకు స్థలం

### -ఎమ్మెల్యే ఆళ్ళనాని హామీ

**ఏలూరు,మేజర్‌న్యూస్:**విశ్వబ్రాహ్మణులకుఅపరకర్మలభవనానికి సథలంకేటాయిస్తానని మాజి ఉపముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని హామి ఇచ్చారు ఆదివారం విశ్వబ్రాహ్మణ అనుబంధవృత్తి సంఘాలు ఆళ్ళనాని క్యాంపుకార్యాలయంలో కలిశారు విశ్వబ్రాహ్మణ సంస్కృతిలో అపరఖర్మలకు అత్యంతప్రాధాన్యతఉందని ఇందుకు సరైన భవనంలేక ఇబ్బందులుఎదుర్కొంటు న్నామని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజుగోపి ఆధ్వర్యంలోసంఘప్రతినిధులునానిదృష్టికి తీసుకు వెళ్ళరు ఈసందర్భంగా ఆయనస్పందిస్తూ వివిధసందర్భాలలో ఈవిష యాన్ని సంఘీయులు తమదృష్టికితెచ్చారని అతిత్వరలోనే నగరంలో అపరకర్మలకువీలుగా స్థలసేకరణచేసిసంఘానికిఇస్తామన్నారు. ఈసంద ర్భంగాలక్కోజుగోపి మాట్లాడుతూ నగరంలో బిసి సామాజిక వర్గాల పక్షపాతిగా వివిధ బిసి సామాజిక వర్గాలకు కమ్యూనిటిహాల్స్ నిర్మాణా నికి స్థలాలుకేటాయించడంలోను భవననిర్మాణంలోను అడిగిన వారందరికిసహకరించారని అలాగే అనేకమందిపేదకుటుంబాలకు ఇళ్ళ నిర్మాణంలోను అడిగినవారికిఅర్హతగలవారందరికిన్యాయం జరిగిందన్నా రు అదేవిధంగావిశ్వబ్రాహ్మణసామాజికవర్గానికిసహకరిం చాలనికోరారు .వడ్రంపనివారలసంఘం అధ్యక్షులు పొట్నూరిశివరావు మాట్లాడుతూ వడ్రంపనివారలు వర్క్ షెడ్లులేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నా మని షెడ్లునిర్మాణానికి చర్యలుతీసుకోవాలనికోరారు నానినికలిశినవారి లో ఈరోజు శనివారపు పేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు రాష్ట్ర విశ్వబ్రాహ్మణకార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజురాజ గోపాలాచారి నేతృత్వంలో



విశ్వబ్రాహ్మణుల కులంలో ఉన్న అన్ని కుల వృత్తుదారులు, వ్యాపారస్తులుహేలాపూరి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గూడూరిహేమ దుర్గాప్రసాద్ బులియన్ మర్చంట్స్ జోనల్ చైర్మన్ కాదరాంబాబు, వడ్రంగి సంక్షేమ సంఘం, శ్రీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం శనివార్ పేట రుద్రభూమిసంఘం స్వర్ణకారులు అందరూ ఈరోజు విశ్వబ్రాహ్మణ ఐక్యవేదికగాఏర్పడిఆళ్లనానినికలవడం జరిగిందిఎంఎల్ఏనానిహామి ఇచ్చిననేపధ్యంలో విశ్వబ్రాహ్మణవృత్తి సంఘాల నాయకులు నానిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డవలప్‌మెంట్కార్పొరేషన్‌డైరెక్టర్ లక్కోజు రాజగోపాలాచారిమాట్లాడుతూబీసీ కుటుంబాలకి ఒక అన్నగాఒక కొడుకుగా అనేకసంక్షేమ కార్యక్రమాలు ఇస్తూ 2004,2009,2019 మూడుసార్లు ఎమ్మెల్యేగా అయిన దగ్గర నుండి దాదాపుగా 54 వేల ఇల్లు ఇచ్చిన ఘన చరిత్ర మీదని అంతే కాకుండా 15,16 కులాలకి కమిటీ హాల్స్ తో పాటు నిధులు ఇచ్చిన ఏకైక నాయకులుగా బీసీలపట్ల ఎంతో ప్రేమతో మా కుటుంబాలకు చేస్తున్న సేవలనుమరువమని అన్నారు రాబోయే రోజుల్లోబీసీలంతామీవెంటేఉంటామని తెలిపారు.మాసామాజిక వర్గానికి కూడా రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు.ఈకార్య క్రమంలో హేలాపురి విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జిహెచ్ డి ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విశ్వబ్రాహ్మణులకు ఏంన్యాయం జరగలేదు మోసపూరితమైనవాగ్దానాలు మాటలతో కాలం వెళ్ళబుచ్చారు మీరు వచ్చిన తర్వాత మాకు ఒక కార్పొరేటర్ ఒక స్టేట్ డైరెక్టర్ ఇచ్చిన ఘనత మీదే అన్నారువిశ్వబ్రాహ్మణఉద్యోగవ్యాపారస్థుల సంక్షేమసంఘం అధ్యక్షులు ఎ.శివకేశవరావుమాట్లాడుతూ విశ్వబ్రాహమణ సాంప్రదాయ వృత్తులు కనుమరుగవుతున్నాయని క్లస్టర్ స్కీమ్ ద్వారాకార్పెంటర్లకు కామన్‌మెషినరిసెంటర్‌వర్క్‌షెడ్లనిర్మాణంప్రభుత్వపరంగా చేపట్టాలని కోరారు.శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ముదురు సత్యనారాయణ మాట్లాడుతూ మాకు ఇళ్లస్థలాలు ఆసరా వంటి పథకాలు పూర్తిస్థాయిగా అందిస్తున్న మీకు మా మద్దతు ఉంటుందని తెలియజేసారు కేకేఎస్ సంస్థల అధినేత కాద కనక రాంబాబు మాట్లాడుతూ వ్యాపారస్తులకు అండగా ఉంటామని వ్యాపారస్తులంతా నానికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు ఈకార్యక్రమానికి కేళ్ల దుర్గాప్రసాద్,లంకలపల్లిజగదీష్ అద్దంకి సత్యనారాయణ కొక్కొండ వీరబ్రహ్మం,కొత్తలశివ,కేసూర్యప్రకాష్, సింహాద్రి బృంగాచారి,బుద్దరి సత్యనారాయణ వీర్ని వైనేశ్వరరావు, మానేపల్లి నాగేశ్వరరావు, ఎలబాక కృష్ణ, బొద్దూరి ప్రసాద్, నల్లబాటి కామేశ్వరరావు, పాలచర్ల సురేష్ పెద్ద సంఖ్యలో వివిధ వృత్తుల్లో ఉన్న విశ్వబ్రాహ్మణ లు హాజరయ్యారు.

## జగనన్నకి అక్క చెల్లెమ్మలు రుణపడి ఉంటాం

### వైసిపి స్టీరింగ్ కమిటీ సభ్యురాలు తిరువీధుల శారద



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు గ్రామంలో ఈరోజు వైఎస్ఆర్సిపి ఎక్స్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు, పార్టీ సీనియర్ నాయకురాలు, హైకోర్టు న్యాయవాది తిరువీధుల శారద కైకలూరు గ్రామంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని ప్రేమతో పలకరించి వాళ్ళ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తీసుకున్నామని వారు చెప్పటం జరిగింది. గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత ప్రభుత్వ పాలనకు తేడాను ప్రతి కుటుంబం గమనిస్తుందని అన్నారు. ఆమె జగనన్నకు మనమందరం సైనికులు లాగా పనిచేయాలని ఆమె కోరారు .అంతేకాకుండా జగనన్న ఒక రాజకీయ నాయకుడు లా కాకుండా ప్రజలందరి జీవితాలను మెరుగుపరిచే సంఘసంస్కర్త లాగా పనిచేయడాన్ని వివరించారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ వర్గాల అభ్యుదయానికి రాజ్యాధి కారంలో సింహభాగాన్ని ఆయన అందించడం జరిగిందని, తెలపడం ..పేద విద్యార్థుల భవిష్యత్తు కొరకు శాశ్వత మార్గాలను నాడు నేడు ద్వారా కార్పొరేట్ స్థాయిలో గవర్నమెంట్ బడులను రూపొందించారని ఆమె గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో అనేక రకాల సంక్షేమ పథకాలను, నవరత్నాలను ప్రజలకు అందిస్తూ నిత్యం ప్రజల శ్రేయస్సును కోరుతూ పరిపాలించే సీఎం దొరకటం మన అదృష్టం అని మరియొకసారి మన జగనన్నను సీఎంను చేసేందుకు మనమందరం కృషి చేద్దామని భరోసా కల్పించారు. అనంతరం జగనన్న శారదా ఫౌండేషన్ తరపున తిరువీధుల శారద మహిళలకు చీరలను పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన మాజీ ఎంఎల్ఎ ముప్పిడి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:**మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును గోపాలపురం నియోజకవర్గం మాజీ సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు బేగంపేటవిమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

## ఎంజెపిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్:**సంక్రాంతి గంగిరెద్దులు, గొబ్బెమ్మలు, హరిదాసులు వంటివి తెలుగుజాతికి చిహ్నాలని ఎంజెపి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పద్మ అన్నారు.సంక్రాంతి పండుగ సంబరాలను నెగ్గిపూడి మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చక్కటి సాంప్రదాయ దుస్తులను ధరించి ముగ్గులు వేస్తూ పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. హరిదాసుల వేషధారణ, గంగిరెద్దులు,కోలాటంతో విద్యార్థులు అలరించారు.భోగి మంటలను వేసి సంక్రాంతి ముందస్తు సంబరాలను జరిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పండగల విశిష్టత, సంస్కృతి సాంప్రదాయాల గురించి అర్థమయ్యేలా వివరించడం కోసమే ముందస్తు సంక్రాంతి సంబరా లను నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయ , ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ యోజనను వినియోగించుకోండి

### : బిజెపి కన్వీనర్ జెఆర్‌కె



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :** సంప్రదాయ కళాకారులు, చేతివృత్తులవారి సుసంపన్న సంప్రదాయాల పరిరక్షణతో పాటు వారి అభివృద్ధే లక్ష్యంతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం' ప్రారభించారని నూజివీడు నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ జి ఆర్ కె రంగారావు తెలిపారు. శుక్రవారం విలేకరులతో జి ఆర్ కె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తులు చేసే వారు ఈ పథకం ద్వారా ఆర్థిక లబ్ధి చేకూరుతుందని , వడ్రంగులు, పడవల తయారీదారులు, ఆయుధ / కవచ తయారీదారులు, కమ్మరులు, సుత్తి, తదితర పరికరాల తయారీదారులు, తాళాల తయారీదారులు, బంగారం పని చేసే వారు, కుమ్మరులు, శిల్పులు (ప్రతిమలు, రాతి చెక్కడం పని చేసేవారు), రాళ్ళను పగులగొట్టే వృత్తి లో ఉండే వారు, చర్మకారులు /పాదరక్షల తయారీ దారులు, తాపీ పనివారు,గంపలు/చాపలు/చీపురులను తయారు చేసేవారు, కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువుల ను చేసే వారు, (సాంప్రదాయిక ఆటబొమ్మల రూపకర్తలు), క్షురకులు (నాయీ వృత్తిదారులు), మాలలు అల్లే వారు, రజకులు, దర్జీలు మరియు, చేపల ను పట్టేందుకు ఉపయోగించే వలలను తయారు చేసే వారందరూ అర్హులని తెలిపారు. నూజివీడు నియోజకవర్గం లోని అన్ని గ్రామములోని అర్హులైన ప్రజలు (లబ్దిదారులు బ్యాంకు ,ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, ఆధార్ లింక్ ఫోన్ మెసేజ్ ,పాన్‌కార్డు, రైస్ కార్డు),స్థానిక సచివాలయం నందు నమోదు చేసుకోవాలని, 18రకాల చేతి వృత్తులు వారు ఈ అవకాశం వినియోగించు కావాలని జిఆర్‌కే అన్నారు.

## ఎఆర్‌డిజికె స్కూల్ పూర్వ విద్యార్థుల అపురూప కలయిక

**ఏలూరుమేజర్ న్యూస్:**ఏలూరు స్థానిక లక్ష్మీవారపు పేట ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య మున్సిపల్ హైస్కూల్లో 1989 - 90వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అపురూప కలయిక. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు పూల బొకే ఇచ్చుకుంటూ ఎన్నాళ్లకు కలిసాం రా అంటూ ఒకరికి ఒకరు కరచరణం ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగణం చేసుకున్నారు. అలనాటి పాత జ్ఞాపకాలన్నీ గుర్తు చేసుకున్నారు .ఈ సందర్భంగా ఎస్. గీత, ఆర్. లలిత కుమారి, స్వర్ణలత, రాజ్ కుమార్, ప్రకాష్, అబ్దుల్లా, కొండలరావు తదితరులు కలిసి పూర్వ విద్యార్థులు ఒక కమిటీగా ఏర్పాటు చేసుకొన్నారు.మనమందరం స్కూల్ అభివృద్ధికి దోహద పడాలని అలాగే ఏ మిత్రుడు కైనా కష్టమొచ్చిన ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

అలాగే శుభకార్యాల్లో పాలు పంచుకుంటూ ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా నిలవాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకొని అందరం కూడా సంతోషంగా జీవించాలని కోరారు. ఆనాటి నిక్కర్లు, స్కట్స్ బనియన్లు వేసుకొని ఆడిన ఆటలు గుర్తుచేసుకొని నేడు కూడా కబాడీ, వాలీబాల్, కోకో, మ్యూజికల్ చైర్స్, అంతాక్షరి ఆట, పాటల తో గడిపారు.ఆనాటి గురువులను గుర్తు చేసుకుంటూ



స్కూల్ గోల్డెన్ జూబ్లీ లో ఏర్పడిన కోర్ కమిటీ సభ్యులను ముఖ్య అతిథులుగా పిలిచి వారి సూచనలు సలహాలను స్వీకరించి వారితో సరదాగా గడిపారు. సాయంత్రం ఒకరికి ఒకరు వేడలేక వీడలేక వీడ్కోలు పలికారు.

## విద్యాసంస్థలకు 10 రోజులు సంక్రాంతి సెలవులు



**ఏలూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** అకడమిక్ క్యాలెండర్ ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు ఈ నెల 9 నుంచి 18 వరకు మొత్తం 10 రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఉండనున్నాయి. సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్ని పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా విద్యా శాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. సెలవులఅనంతరం 19వ తేదీన పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి.ఏపీలో విద్యా సంస్థలకు సంక్రాంతి సెలవుల పైన కొనసాగుతున్న సందిగ్ధత పై క్లారిటీ వచ్చింది. జనవరి 9 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. అయితే, సెలవులు తగ్గించే అవకాశం ఉందంటూ ప్రచారా సాగింది. కానీ, ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే సెలవులను నిర్ధారించింది. ఇదే సమయంలో సంక్రాంతి సెలవులు ఇవ్వాలని జిల్లా విద్యా శాఖాధికారులు అన్ని యాజమాన్యాలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.ఈ ఏడాది సంక్రాంతి వేళ ఆరు రోజులు సెలవులు ప్రకటించారు. ఈసారి జనవరి 13న రెండో శనివారం, జనవరి 14న భోగి పండగ (ఆదివారం), జనవరి 15న సంక్రాంతి పండగ వచ్చింది. అలాగే జనవరి 16,17,18 వ తేదీ వరకు సెలవులను ఖరారు చేసారు. తొలుత 16వ తేదీ వరకు సెలవులు ఉంటాయని భావించినా. స్కూళ్లు, కాలేజీలకు మరో రెండు రోజులు పాటు అదనంగా సెలవులు ఇచ్చారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు ఈ నెల 9నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని జిల్లా విద్యా శాఖాధికారులు అన్ని యాజమాన్యాలకు ఆదేశాలిచ్చారు. సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.జనవరి 25న ఆదివారం, జనవరి 26న రిపబ్లిక్ డే రావడంతో మరోసారి వరుస సెలవులు విద్యార్థులకు రానున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తంగా చూస్తే 2024 జనవరి నెలలో దాదాపు 11 నుంచి 13 రోజులు పాటు సెలవులు రానున్నాయి.

## ప్రమాదాలు అరికట్టుటకై రేడియం స్టిక్కరింగ్‌లతో డ్రమ్ములు ఏర్పాటు



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు, నూజివీడు డిఎస్పి ఈ. అశోక్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో, నూజివీడు రూరల్ సీఐ పి.బాల సురేష్ ఆధ్వర్యంలో ప్రమాదాలు అరికట్టుటకై రేడియం స్టిక్కరింగ్‌లతో డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రహదారి భద్రతా ప్రమాణాలలో భాగంగా మరియు రహదారి ప్రమాదాలు నివారించుటకై, ఆగిరిపల్లి మండలంలో బ్లాక్ స్పాట్స్ (ప్రమాదాలు జరుగుప్రదేశాలు) గుర్తించి, వాటి వద్ద వేగాన్ని నియంత్రించి,తద్వారా ప్రమాదాలు అరికట్టుటకై రేడియం స్టిక్కరింగ్‌లతో డ్రమ్ములను (వేగ నియంత్రికలు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా వాహనాలునడపరాదని,ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలనిపలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ టి.నాయక్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోఫ్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఏలూరు జిల్లా చెస్ ఫెస్టివల్

**ఏలూరు,మేజర్ న్యూస్:**బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బోఫ్) తరుపున ఆదివారం ఏలూరు జిల్లా స్థాయి చెస్ ఫెస్టివల్ నిర్వహించబడింది. ఏలూరు ఒన్‌టౌన్‌లోని అక్షర స్కూల్లో అండర్ కోటాలో నిర్వహించడమైనది.అర్బిటర్గా ప్రముఖ చెస్ కోచ్ యోహనన్ వ్యవహరించారు.చెస్ ఫెస్టివల్ని అక్షర హైస్కూల్ ప్రిన్సిపాల్ రజనీ ప్రారంభించారు.ముఖ్య అతిథిగా హాజరైన బోఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదరంగం భారత దేశంలో రూపుదిద్దుకున్న ఆటని అన్నారు.16 వ శతాబ్దం నుంచి క్రమబద్ధమైన చెస్ టోర్నమెంట్‌లు భారతదేశంలో నిర్వహించబడు తున్నాయని అన్నారు.నేడు ప్రపంచ్యాప్తంగా 61 కోట్ల మంది ప్రతి రోజు చెస్ ఆడుతున్నారని చెప్పారు.ఇది మేథోపరమైన ఆటని, ఐక్యూ ని బాగా పెంచుకోవచ్చుని, ఒక చిన్న అకాడమీ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి ఛాంపియన్ వరకు ఎదగవచ్చని వెంకటేశ్వర్లు వివరించారు. బహుజన అధికారులు ,ఉద్యోగులసమాఖ్య ద్వారా త్వరలో చెస్ ప్లేయర్స్ అండ్ పేరెంట్స్ వింగ్ ప్రారింబిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగినవారు ఫోన్ నెంబర్ 94405 39808 ద్వారా సంప్రదించవచ్చుని తెలిపారు.



నెలకు రెండు టోర్నమెంట్స్ చొప్పున జిల్లా స్థాయి , రాష్ట్ర స్థాయి టోర్నమెంట్స్ నిర్వహించడంతో పాటు ఛాంపియన్ కోచ్స్ చే ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వంగవీటి మోహన రంగా



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** పేద,బడుగు బలహీనవర్గాలవారి కోసం వంగవీటి రంగా అనేక పోరాటాలు చేసి,ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని వంగవీటి రాధాకృష్ణ పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి రంగా విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాధా ముందుగా పరింపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన 15 అడుగుల రంగా విగ్రహాన్ని పశ్చిమగోదావరి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మాగంటి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి గురునా ధరావులతో కలసి ఆవిష్కరించారు. కాపు సంఘం నాయకులు ఏర్పాటు చేసిన గజమాలను రంగా విగ్రహానికి వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ రాజకీయ పార్టీలలో ఎదుగుదల కోసం కులాలను అడ్డుపెట్టుకోకుండా పేద ప్రజల కోసం పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, కాపు సంఘ నాయకులు దుగ్గిన శ్రీనివాసరావు, తాడికొండ మురళీకృష్ణ, సంకు మధు, నక్క బాబి, పైడి ముక్కల కృష్ణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, చింతలపూడి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గంటా మురళి, గంగిరెడ్ల మేఘలాదేవి, డీకే డి సత్యనారాయణ, కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మీ పిల్లల్లో టాలెంట్ ఉందా? వెంటనే వీడియో తీసి పోస్ట్ చేయండి..

**జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం!**

**రాజమండ్రీ,మేజర్ న్యూస్:**తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చేలక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోంది. మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్‌తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశం.ప్రపంచవ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అందిస్తోంది.జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్‌తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్‌పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిం దేంటంటే.పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబి ంబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోనులో పోస్ట్ చేయాలి.లేదా కూడాపంపించవచ్చు.లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబ డవని గమనించాలి.

